# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 331 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 8 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఐసెట్ ఫలితాల్లో 90.83% క్వాలిఫై

హైదరాబాద్, జూలై 7 (నమస్తే ఉదయం): మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(ఎంసీఏ), మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఎంబీఏ)కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టీజీ ఐసెట్-2025 ఫలితాలను సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ బాలకిష్టారెడ్డి, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు.64,938 మంది పరీక్షలు రాయగా, 58,985 (90.83శాతం) మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఒక ట్రాన్స్‌జెండర్ కూడా అర్హత సాధించారు. మహిళలు 90.95 శాతం, పురుషులు 90.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఆగస్టులో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

# కేంద్రమంత్రి మన్సూఖ్‌తో సీఎం భేటీ




### క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ

న్యూఢిల్లీ, జులై 7 (నమస్తే ఉదయం)

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు

..మిగతా 2లో



### ముంబై దాడుల్లో
# నా పాత్ర ఉంది

**పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని**

**విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా ?**

న్యూఢిల్లీ, జులై 7 (నమస్తే ఉదయం)

ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు

..మిగతా 2లో

# ఢిల్లీలో రేవంత్ బిజీ బిజీ

## హీరో అజయ్ దేవగణ్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్‌తో కీలక చర్చలు!



**బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్‌తో కీలక భేటీ**

**తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై చర్చ**

**మాజీ క్రికెటర్ కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం**

**హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై మంతనాలు**

న్యూఢిల్లీ, జులై 7 (నమస్తే ఉదయం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆయన బాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ దేవగణ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రంలో రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్రీకృతం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలోని తన నివాసంలో

..మిగతా 2లో



### దలైలామాకు
# భారతరత్న ఇవ్వాలి

**పలువరు ఎంపిల సంతకాల సేకరణ**

**దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు**

**ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం**

న్యూఢిల్లీ, జులై 7 (నమస్తే ఉదయం)

దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ

..మిగతా 2లో

# కెసిఆర్ తెలంగాణ జాగీరా



## ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

## మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక

జగిత్యాల జులై 7 (నమస్తే ఉదయం)

తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు

..మిగతా 2లో

### అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్‌తో మాట్లాడిన
# శుభాంశు శుక్లా

**ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా**

**యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు**

**ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో చైర్మన్ కు వివరణ**

**ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో**



న్యూఢిల్లీ, జులై 7 (నమస్తే ఉదయం)

భారత ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్‌తో

..మిగతా 2లో

# జూరాలకు కొనసాగుతున్న వరద



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై7(నమస్తే ఉదయ)

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. కర్ణాటక జలాశయాలైన ఆల్మట్టి డ్యాం, నారాయాణపూర్ డ్యాంకు వరద ప్రవాహం పెరగడంతో జళాశాయాలు పూర్తి స్థాయిలో నీటి నిల్వలు ఉన్నట్లు కర్ణాటక అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రానికి నారాయణపూర్ డ్యాంకు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో డ్యాం 30 గేట్లు ద్వారా 1,06,577 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన ఆల్మటి జలాశయంలో 123.081 టీఎంసీలకు గాను 88.248 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలో 33.313 టీఎంసీలకు గాను 26.936 టీఎంసీల నీరు ఉంది. కర్ణాటక జళాశయాల నుంచి 1,12,577 క్యూసెక్కుల నీటిని కృష్ణానదీలో విడుదల చేయగా, జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 1,12,000 క్యూసెక్కుల వరద వస్తుండగా 12 గేట్ల ద్వారా దిగువకు 79,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్తు ఉత్పత్తికి 29,159 క్యూసెక్కులతోపాటు వివిధ లిఫ్టులకు కలిపి మొత్తం అవుట్‌ఫ్లో 1,10,852 క్యూసెక్కులుగా నమోదైంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.316 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞాపనపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్లు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే

భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూదిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

## అంతరిక్షం నుంచి ఇస్రో ఛైర్మన్‌తో మాట్లాడిన
# శుభాంశు శుక్లా

మొదటి పేజీ తరువాయి...

భాగంగా ఐఎస్‌ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో ఛైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి ఛైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్‌ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ గ్రూప్-1 అంశం
## ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా

హైదరాబాద్, జులై 7 (నమస్తే ఉదయం)

తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియలో నెలకొన్న వివాదంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. పరీక్షల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పలు పిటిషన్లపై సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో గ్రూప్-1 అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తమ జవాబు పత్రాలను రీ-వాల్యుయేషన్ చేయాలని వారు పిటిషన్‌లో కోరారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, గ్రూప్-1 పరీక్షలను పూర్తిగా రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ నియామకాలపై జస్టిస్ రాజేశ్వరరావు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు కూడా పిటిషన్లు దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన ధర్మాసనం, తదుపరి తీర్పును వెల్లడించేంత వరకు రిజర్వ్‌లో ఉంచింది.

# ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం
## పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్, జులై 7 (నమస్తే ఉదయం)

సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ
### మరో 8 మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన
### అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఏ టెస్టుకు పంపిని అధికారులు
### నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన

సంగారెడ్డి, జులై 7 (నమస్తే ఉదయం)



పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించక పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారం లోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎన్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# కెసిఆర్ తెలంగాణ జాగీరా

మొదటి పేజీ తరువాయి...

చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# ఢిల్లీలో రేవంత్ బిజీ బిజీ

మొదటి పేజీ తరువాయి...



అజయ్ దేవగణ్ తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. ఈ ఫిల్మ్ సిటీలో ఏఐ టెక్నాలజీతో కూడిన వీఎఫ్ఎక్స్ స్మార్ట్ స్టూడియోలు ఏర్పాటు చేయాలని, అలాగే ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌ను కూడా స్థాపించాలని అజయ్ దేవగణ్ ప్రతిపాదనలు అందజేశారు. భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి రేవంత్ భేటీ అయ్యారు. హైదరాబాద్ కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే అంశం వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ యూనివర్సిటీ దోహదపడుతుందని భావిస్తున్నారు.

# కేంద్రమంత్రి మన్సూఖ్‌తో సిఎం భేటీ

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

## ముంబై దాడుల్లో
# నా పాత్ర ఉంది

మొదటి పేజీ తరువాయి...

ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు- సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు- కూడా అంగీకరించినట్లు- సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు- సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# అల్లా దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే జిఎంఆర్
### కొత్తకోట మండలంలో ఘనంగా మొహరం వేడుకలు
### మొహరం వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్









కొత్తకోట, జూలై 7(నమస్తే ఉదయం) కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాల్లో మొహరం పండుగ ఘనంగా జరిగింది . మండలంలోని రామకృష్ణాపురం, పామాపురం, నాటవెల్లి గ్రామాలలో నిర్వహించిన మొహర్రం వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, సతీమణి కవిత రెడ్డి నాతో కలిపి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ,ముస్లింలు కలిసి మెలిసి ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలని అల్లా దయతో అందరూ చల్లగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ సిడిసి ఛైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీచుపల్లి యాదవ్, మేస్త్రి శ్రీనివాసులు, కృష్ణారెడ్డి,వేముల శ్రీనివాసరెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఎం శేఖర్, శివరాములు, మండల పార్టీ అధ్యక్షులు నగరపు బీచుపల్లి , మదనాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లె పాగా ప్రశాంత్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు తదితులు పాల్గొన్నారు.

# ఆకు పచ్చ తెలంగాణకు ఆడ బిడ్డలు సహకరించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో పెద్ద పీట**

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళలకు 60సీట్లు కేటాయించి, గెలిపించే బాధ్యత తీసుకుంటుంది**

**రాజేంద్రనగర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జరిగిన వన మహోత్సవం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణ లోగల బొటానికల్ గార్డెన్స్ లో మొక్కలు నాటి నీరు పోస్తున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తదితరులు



ఫోటో ప్రదర్శన ను తిలకిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ తదితరులు

**రాజేంద్రనగర్, జూలై 7(నమస్తే ఉదయం) :**

వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళు తోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండ, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అందుకోసం మూడున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు. భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ కార్యక్రమాలకు హాజరైన ప్రతినిధులు ఇందిరా మహిళా శక్తి పేరుతో ఏర్పాటు చేసిన ప్రాంగణాన్ని చూసి తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని కితాబు నిచ్చారని, మీడియా ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించామని తెలిపారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుని వారిని గెలిపించి చట్ట సభలోకి పంపిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ లు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డాక్టర్ దండ రాజిరెడ్డి, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఎం గోవర్ధన్, ఉన్నతాధికారులు. తదితరులు పాల్గొన్నారు.



శునకాలకు యాంటి రేబీస్ వాక్సిన్‌ను ఇస్తున్న పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ జ్ఞాన ప్రకాష్

## రాజేంద్రనగర్‌లో ప్రపంచ జూనోసిస్ డే

బుద్వేల్, జూలై 7 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని రాజేంద్రనగర్ లోని వెటర్నరీ సైన్స్ కళాశాల లో సోమవారం "ఒకే ఆరోగ్యం, ఒకే భవిష్యత్తు: కలిసి జూనోటిక్ వ్యాప్తిని నివారించడం" అనే అంశంపై 'ప్రపంచ జూనోసిస్ దినోత్సవం'ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంతువులకు ఉచిత యాంటీ- రేబీస్ టీకా ను ఇచ్చారు. వ్యాధి సోకే అవకాశం ఉన్న అధ్యాపకులు, పీ.జి. విద్యార్థులు, ఇంటర్న్లకు యాంటి రేబిస్ టీకాలు వేశారు . ఈ కార్యక్రమాన్ని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్, ఎం. జ్ఞాన ప్రకాష్ ప్రారంభించారు . జూనోటిక్ వ్యాధుల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. పెంపుడు జంతువుల యజమానులు , పశువుల యజమానులు తమ జంతువులకు రేబీస్, బ్రూసెల్లోసిస్, లెప్టోస్పిరోసిస్, క్షయ మొదలైన జూనోటిక్ వ్యాధులకు టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఇటీవల కోవిడ్-19 మరియు బర్డ్ ఫ్లూ వ్యాప్తిని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు, ప్రాణాలకు ముప్పు కలిగించే జూనోటిక్ వ్యాధుల నివారణకు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. జూనోటిక్ వ్యాధుల నివారణ మరియు నియంత్రణకు పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం యొక్క వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ సేవలను కూడా ఆయన ప్రశంసించారు. జూనోటిక్ వ్యాధులు , వాటి నివారణ అనే అంశంపై విద్యార్థుల కోసం నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీ ముఖ్యాంశంగా నిలిచింది. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, మానవ, జంతువుల ఆరోగ్యానికి పశువైద్య సహకారాల ప్రాముఖ్యతను విద్యార్థులు సృజనాత్మకంగా వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ ఉత్తమ పోస్టర్లకు అవార్డులను ప్రదానం చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ అవగాహన మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రశంసించారు.

అనంతరం జరిగిన ప్రత్యేక ఉపన్యాసంలో మల్లారెడ్డి విద్యాపీఠ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ డీన్ ముఖ్య వక్త గా ప్రొఫెసర్ రామన్ ముత్తుస్వామీ పాల్గొని ప్రసంగించారు. జూనోటిక్ వ్యాధులను ఎదుర్కోవడంలో, ప్రజారోగ్యాన్ని కాపాడడంలో పశువైద్యుల కీలక పాత్రను డాక్టర్ రామన్ హైలైట్ చేశారు. 2025 ఇతివృత్తం "వ్యాధుల నిఘా, పర్యావరణ పరిరక్షణ మరియు బలమైన ఆరోగ్య వ్యవస్థలను ప్రోత్సహించడం" గురించి ఆయన వివరించారు. జూనోటిక్ ముప్పులను పరిష్కరించడానికి అవసరమైన అంతర్-విభాగ సహకారాన్ని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమంలో పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ ఎం. ఉదయ కుమార్, ఇతర విశ్వవిద్యాలయ అధికారులు మరియు అసోసియేట్ డీన్ సత్కరించారు. పరిశోధన డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్. హరి కృష్ణ, విస్తరణ డైరెక్టర్ ఎం. కిషన్ కుమార్ విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్, కె. సతీష్ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డి. మాధురిలు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జరిగిన వన మహోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ని కలసిన విద్యార్థి సంఘం నాయకులు డాక్టర్ కాటం శ్రీధర్, నాగులపల్లి సంగారెడ్డి లు



రాజేంద్రనగర్ కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న శంషాబాద్ మండల కాంగ్రెస్ నేత లు శేఖర్ యాదవ్, జెల్ పల్లి నరేందర్ తదితరులు



ఉప్పర్ పల్లి లో ఎం ఆర్ పీ ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

## ఉప్పర్‌పల్లిలో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బుద్వేల్, జూలై 7(నమస్తే ఉదయం) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పీ ఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉప్పర్ పల్లి లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పీ ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని కూడా ఘనంగా జరిపారు. వేడుకలలో ఎం ఆర్ పీ ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు . సర్కిల్ పరిధిలో లోని జాతీయ నాయకులు , కార్యకర్తలు, అంబెద్కర్, బాబు జగజీవన్ సంఘాలను అధ్యక్షులను ఈ సందర్భంగా సన్మానించి, 31 ఏళ్ల ఉద్యమంలో వారి పాత్రకు గౌరవం తెలిపారు. ఈ వేడుకలలో ఎం ఆర్ పీ ఎస్ ఉద్యమంలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన దిశగా సంఘం కట్టుబడి ఉండాలని ప్రతినబించారు. వేడుకలో పలువురు ప్రముఖులు, ఎం ఆర్ పీ ఎస్ నాయకులు పాల్గొని మంద కృష్ణ మాదిగ సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వం ద్వారా మాదిగ సమాజానికి ఏర్పడిన మార్పు, ఉద్యమానికి వచ్చిన శక్తిని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ఉద్యమ భావోద్వేగానికి ప్రతీకగా నిలిచింది. సంఘం లక్ష్యాలు నెరవేర్చే దిశగా కలిసికట్టుగా ముందుకు సాగాలని పాల్గొన్న ప్రతి ఒక్కరు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, పోతురాజ్ యాదయ్య మాదిగ, ననా రాంచందర్ మాదిగ,నందిగామ నర్సింహా మాదిగ పలుగుచెరువు మహేష్ ,అనుముల జాన్ పాల్ ,అంబెద్కర్ సంఘం యువజన అధ్యక్షులు పెంజర్ల మెహన్ ఉపాధ్యక్షులు సన్న జగన్ , పలుగుచెరువు శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి అదిరాల రవి కుమార్ ,సీనియర్ గ్రామా వాసి అదిరాల యాదయ్య ,ఉప్పర్ పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అద్యక్షులు అరింట్ల విశాల్ ,ప్రధాన కార్యదర్శి దర్గ కిషోర్ ,పలుగుచెరువు మహేందర్ ,పెంజర్ల సుధాకర్ , అదిరాల శ్రీనివాస్ ,అనుముల స్వామిదాస్ , అదిరాల సంజీవ ,పలుగుచెరువు వెంకటేష్ ,అదిరాల అరుణ్ బాబు ,అనుముల ప్రేమ్ చాంద్ ,వడ్లకొండ మహేష్ ,సురేష్ ,మేకం సుభాష్ ,పలుగుచెరువు దేవరాజ్ ,రాజు ఇటికాల , పలుగుచెరువు రాజ్ కుమార్ ,ఆదిరాలడాన్ శ్రీను ,గోల్కొండ లక్ష్మణ్ ,నింగాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు



యువ వ్యవసాయ శాస్త్రవేత్తల నుద్దేశించి మాట్లాడుతున్న ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాఠక్



కార్యక్రమంలో పాల్గొన్న యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు

## యువ వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాఠక్**

బుద్వేల్, జూలై 7 (నమస్తే ఉదయం): భారత వ్యవసాయ పరిశోధన సంస్థ(ఐ సీ ఏ ఆర్) ద్వారా ఎంపిక కాబడిన యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో ఇచ్చే ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలని ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాఠక్ తెలిపారు.రాజేంద్రనగర్ లో సోమవారం నుంచి నిర్వహిస్తున్న 114వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీసెస్ ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. యువ శాస్త్రవేత్తలు తమ వృత్తి ఆశయాలను నెరవేర్చుకోడానికి ఇబ్బందులను అధికమించి ఒక బృందంగా పనిచేయాలని సూచించారు. వారి కెరీర్‌లో అనేక మైలురాళ్లను సాధించడానికి విభిన్నంగా పనులు చేయాలని అన్నారు. వ్యవసాయరంగ డిమాండ్‌లను అనుగుణంగా వ్యవసాయ వృద్ధికి తోడ్పడటం తక్షణ కర్తవ్యం అన్నారు. ఈ రంగంలో ఉన్న అనేక సవాళ్లకు సరైన సమాధానాలు, మార్గాలను, పద్దతులను అభివృద్ధి చేయాలని ఆయన వర్ధమాన శాస్త్రవేత్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హెచ్‌పీ సింగ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. పెరుగుతున్న జనాభాకు ఆహారం అందించాల్సిన అవసరం, సహజ వనరుల పరిమిత లభ్యత, సహజ వనరుల స్థిరమైన వినియోగం, మరియు అత్యాధునిక పరిశోధనల ద్వారా వ్యవసాయంలో స్థితిస్థాపకతను సులభతరం చేయవలసిన అవసరం వంటి సమకాలీన వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన విశదీకరించారు. "విక్షిత్ భారత్-2047" లక్ష్యం చేరుకోటానికి ఆయన పట్టణ ఉద్యానవనాల పరిధిని కూడా వివరించారు. ఈ రంగంలో యువ శాస్త్రవేత్తలు నాయకులుగా ఎదగాలని ఆయన సూచించారు.నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ ఫోకార్స్ , అకాడమీ కార్యకలాపాల గురించి వివరించారు. యువ ప్రొబేషనర్లతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్‌టెన్షన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఆర్ వెంకటకుమార్, అకాడమీ రీసెర్చ్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఉమేష్ హుదేదమణి ప్రోగ్రామ్ డైరెక్టర్లుగా ఉన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ లో ఎం ఆర్ పీ ఎస్ 31వ వ్యవస్థాపక దినోత్సవాలు

బుద్వేల్, జూలై 7 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమ నిర్మాణం , ఫలితాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ లు మాట్లాడుతూ, 31 సంవత్సరాల క్రితం 1994 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా లో 20 మంది. యువకులతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటైందన్నారు. ఎస్సీ కులాల్లో 59 కులాలు ఉండి ఉమ్మడిగా ఉండడం వల్ల అన్ని కులాలకు సమ న్యాయం జరగడం లేదని, ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరణ జరిగితే న్యాయం జరుగుతదని గుర్తించి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పీ ఎస్ ఏర్పాటు అయి నేటికీ 31 వ సంవత్సరాలు పూర్తి చేసుకొన్నందున ఆవిర్భావ దినోత్సవం ను నిర్వహించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ ఎం ఆర్ పీ ఎస్ కన్వీనర్ గడ్డం. సామెల్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఎగురావేసి, మంద కృష్ణ మాదిగ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. మాటల్లాడుతూ గత 30 సం:ములు ల నుండి వివిధ ప్రభుత్వం లతో అనేక పోరాటాలు చేస్తూ అనేక ఒడిదిడుకులు ఎదురుకొని ఈ పోరాటం లొ ఎంతో మంది అమరులు అయినారని, చివరికి సుప్రీం కోర్టు, రాష్ట్ర ప్రభుత్వం వారి వారి జనాభా ప్రతపాడికంగా ఏబీసీడీ వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు తో మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్గీకరణ మూడు భాగాలుగా విభజించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు నాన్నగారి రాంచేందర్ మాదిగ, అంబేద్కర్, జగజీవన్ రామ్ జయంతి ఉత్సవ ల కమిటీ. చేర్మెన్ ఎడ్లలకా డి. సూర్యం, నాయకులు కోరని. వరప్రసాద్‌సియర్ నాయకులు జ్యోతి, డాక్టర్ శ్రీరాములు, కోరని సదానంద్, రాజు, యువ నాయకులు అప్పరెడ్డిగూడెం. మహేందర్, జాన్ ప్రవీణ్, రమేష్, క్రాంతి కుమార్, వాళ్ళు. నవీన్, తదితరులు పాల్గొన్నారు ఎం.



రాజేంద్రనగర్ లో ఎం ఆర్ పీ ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు వనం నరసింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ లు

**ప్రేమావతి పేట్ లో....**

ఎం ఆర్ పీ ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్బంగా సోమవారం ప్రేమావతి పేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేకర్ మాదిగ ఆధ్వర్యములో జెండాను ఆవిష్కరించడం జరిగింది, ఈ కారిక్రమములో జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, కె. శంకర్ రావు మాదిగ,పోతురాజు యాదయ్య మాదిగ,నాన్నగారి రాంచందర్ మాదిగ,గోల్కొండ రాజు కుమార్, యాదగిరి,ఎడ్లకాడి సూర్యం,లేవిరాజ్,నవీన్,వెంకటేష్,దావిద్,శ్రీహరి,ఎ.మహేందర్,శ్రీరామ్, కృష్ణ,గౌతమ్,జనార్దన్, మహేష్,అనిల్ కుమార్, సుమన్,నర్సింగ్,అక్షయ్,తదితరులు పాల్గొన్నారు.



ప్రేమావతిపేట లో ఎం ఆర్ పీ ఎస్ జెండాను ఎగురవేస్తున్న ఎడ్లకాడి చంద్రశేఖర్ మాదిగ

# పది గంటల పని విధానాన్ని రద్దు చెయ్యాలి

### సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




కూకట్‌పల్లి, జూలై 7 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డంపింగ్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని పది గంటల పని విధానం జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని జీవో కాపీలను దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా అని చెప్పి ప్రజలను,కార్మిక వర్గాన్ని యాజమాన్యాల దగ్గర బానిసలుగా ఉండే జీవోలను తీసుకువస్తూ ప్రజాపాలనడం సమంజసం కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మిక వర్గం శ్రమదోపిడికి విపరీతంగా గురవుతున్నారని మా గోడు ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు అని కార్మిక వర్గం ఆలోచనలు చేస్తూ ఉంటే, మరింత యాజమాన్యాలకు లాభం చేకూర్చడం కోసం జీవో నెంబర్ 282 వ తీసుకురావడం అనేది అహంకార పూరిత చర్య అని అన్నారు. వెంటనే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి అన్నారు. కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే 73 షెడ్యూల్ పరిశ్రమంలో కనీస వేతనాలజీవోలను సవరించక దాదాపు ఏడు సంవత్సరాలు అవుతున్న వాటిని పట్టించుకున్న పాపాన పోకుండా కార్మికులను మరింత బానిసలుగా చేసే 10గంటల విధానం తీసుకురావడం అనేది యాజమాన్యాలకు కోమ్ముగాయడమే అని అన్నారు. జీవో నెంబర్ 282ను నెంబర్ ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని, కార్మికుల అందరిని ఐక్యం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం గిరి, శివాజీ, మహ్మద్, సోమయ్య, అఖిల్, ప్రవీణ్, రాఘవేంద్ర, మల్లేష్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కూకట్‌పల్లి నూతన సీఐ వెంకట సుబ్బారావుకు అభినందనల వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 7 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నూతన సిఐ గా వెంకట సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలబుకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు కలిశారు.



## బస్తీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 7 (నమస్తే ఉదయం)కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కట్టుబడి ఉన్నామని బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ల సహకారంతో బస్తీలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో సిసి రోడ్ నిర్మాణ పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికార కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నేతలు వనం ఆంజనేయులు, శ్రీనివాస్, వీరబాబు, వెంకటేష్ మేస్త్రి, నరసింహారెడ్డి, భాస్కర్ గుప్తా, డి తిరుపతిరెడ్డి, యాదగిరి, లక్ష్మీనారాయణ, అమర్నాథ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై7(నమస్తే ఉదయం)ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి: వరంగల్ కలెక్టర్

వరంగల్ జులై 7 (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన 78 దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.

## వరంగల్ నగర అభివృద్ధి పనులకు 139.29 కోట్లు కౌన్సిల్ ఆమోదం



వరంగల్ జులై 7 (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ నగరపాలకసంస్థ నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షత కౌన్సిల్ సమావేశంలో23 ఎజెండాలతో ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులకు రూపాయల 139.29 కోట్ల ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు .ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ,డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ కోసం ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ పి శ్రీనివాస్ రావు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై7(నమస్తే ఉదయం)జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై వేగవంతమైన స్పందనతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి మొత్తం 19 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ మొగులయ్య, ఆలంపూర్, గద్వాల్ , శాంతినగర్ సర్కిల్ పోలీస్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను సర్కిల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఒ లతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ శాంతి భద్రతలకు ముప్పు కలిగించే వారిపై, భూ కబ్జాలు చేసే వారిపై, అమాయకులను మోసం చేసే వారిపై, దౌర్జన్య చర్యలకు పాల్పడే వారిపైకఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళల భద్రత విషయమై, వేధింపులు, బెదిరింపులు, దుర్వ్యవహారంపై పోలీసులు వెంటనే స్పందించాలి. బాధ్యులపై గట్టిగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భార్యాభర్తల మధ్య గల కుటుంబ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించే క్రమంలో, ప్రతి శనివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్పీ కార్యాలయ అవరణంలో నిర్వహించే కౌన్సిలింగ్ కార్యక్రమానికి పంపి, అవగాహన కల్పించాలని సూచించారు.సివిల్ అంశాలకు సంబంధించి ఈ సమస్యలను న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పీ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా అన్నెపు ప్రభు ముదిరాజ్


ప్రభుదాస్ ను సన్మానిస్తున్న నీరటి శ్రీనివాస్

శంషాబాద్, జూలై 7(నమస్తే ఉదయం)భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా అన్నెపు ప్రభు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాజేంద్రనగర్ పార్టీ ఏ ఆర్ భవన్ లోఆఫీస్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నికల్లో అన్నెపు ప్రభు ముదిరాజ్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ప్రభువు ముదిరాజును మై టీం సభ్యులు నీరటి శ్రీనివాస్, దేవులపల్లి ఉదయరాజ్ ను శంషాబాద్ లోని సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ ఆఫీస్ లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మై టీం సభ్యులు పాల్గొన్నారు.


విద్యార్థులకు క్రీడల కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ అర్చన

## క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు: కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్

రాజేంద్రనగర్, జూలై 7 (నమస్తే ఉదయం) క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పరికరాలను డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అర్చన మాట్లాడుతూ... విద్యార్థులను నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనలు చేపట్టి తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని అందుకోసం ఉపాధ్యాయులు వారికి బాధ్యతాయుతంగా బోధనలు చేపట్టాలన్నారు.


రాజేంద్రనగర్ గ్రంథాలయంను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ రవికుమార్

## గ్రంథాలయాలు మానవాళికి ఉత్తమ ప్రయోజనాలు అందిస్తాయి

### డిప్యూటీ కమిషనర్ రవికుమార్

రాజేంద్రనగర్, జూలై 7(నమస్తే ఉదయం)లైబ్రరీలు మానవాళికి ఉత్తమ ప్రయోజనాలను అందిస్తూ లెటర్ రసి పెంపొందించములో కీలక పాత్ర పోషిస్తాయని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ అన్నారు. సోమవారం రాజేంద్ర నగర్లోని పబ్లిక్ బ్రాంచి లైబ్రరీని సందర్శించి వసతులు, పుస్తకాలను ఆయన పరిశీలించారు. సానిటరీ సౌకర్యాలను తిలకించి సంతృప్తిని వ్యక్తంచేసారు. లైబ్రరీయన్ కు తగిన సూచనలను ఇచ్చి మిగిలిన సౌకర్యాలను త్వరలో సమకూరుస్తాని తెలియ జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దగ్గరలో ఉన్న ప్రభుత్య హైస్కూలు, పాఠశాలలు జాలా, కాలేజి విశ్వరులు అంగన్ వాడి పిల్లలు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిట్టుకోవాలని కోరారు.వివిధ యూపీఎస్సీ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు ఈ సదావకాశాన్ని వినియోగను కొని వారివారి పోటి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు .



వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో నాయకులు .. మొక్క నాటుతున్న శశిపాల్ సింగ్

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన నాయకులు

గండిపేట, జూలై 7(నమస్తే ఉదయం)రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి వనమహోత్సవం కార్యక్రమంలో గండిపేట మండల నాయకులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ తో నార్సింగ్ మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిపాల్ సింగ్ , కుమ్మరి శేఖర్ నాయకులు పాల్గొని మొక్కలు నాటారు.




## శ్రీవారిని దర్శించుకున్న కొత్తకోట మండల నాయకులు

కొత్తకోట, జూలై 7 (నమస్తే ఉదయం) తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని కొత్తకోట మండల నాయకులు దర్శించుకున్నారు. మండలానికి చెందిన సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు శ్రీవారిని దర్శించుకున్నారు.